Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 202 | Friday : 19.07.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :202 | శనివారం 19 జూలై 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774

# క్రెడిట్ వార్ షురూ



- ప్రాజెక్టులు, వాటి ఖర్చుల లెక్కలు, అవినీతి ఆరోపణలు, అంకెలు-రంకెలు పక్కకుపోయాయి.
- ప్రస్తుతం నీటి పారుదల రాజకీయం ప్రవహిస్తోంది
- ప్రాజెక్టుల చుట్టూ లేటెస్ట్ పొలిటికల్ రౌండ్ షురూ అయింది
- ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల విషయంలో అధికార ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.
- గత బీఆర్ఎస్ సర్కార్ సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని అధికార కాంగ్రెస్ ఆరోపిస్తోంది.

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

తెలంగాణ వాటర్ వార్‌లో నయా ట్రెండ్ షురూ అయింది. ప్రాజెక్టులు, వాటి ఖర్చుల లెక్కలు, అవినీతి ఆరోపణలు, అంకెలు-రంకెలు పక్కకుపోయాయి. ప్రస్తుతం నీటి పారుదల రాజకీయం ప్రవహిస్తోంది. ప్రాజెక్టుల చుట్టూ లేటెస్ట్ పొలిటికల్ రౌండ్ షురూ అయింది. ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల విషయంలో అధికార ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. గత బీఆర్ఎస్ సర్కార్ సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని అధికార కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ప్రాజెక్టుల నుంచి కాంగ్రెస్ సర్కార్ విడుదల చేస్తున్న ప్రతి నీటిబొట్టు తమ కష్టమే అంటోంది గులాబీ పార్టీ. నీటి విడుదల తమ పుణ్యమే అంటూ క్లెయిమ్ చేసుకుంటోంది బీఆర్ఎస్..లేటెస్టుగా భద్రాద్రి సీతారామ ప్రాజెక్ట్ నుంచి గోదావరి జలాలను విడుదల చేశారు. అశ్వాపురం మండలం బీ.జీ. కొత్తూరు దగ్గర.. - మిగతా3లో



## ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్లు

- సీఎం సిద్ధూ కీలక నిర్ణయం
- పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు.
- నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులు కుంటుపడుతున్నాయి
- ఈ విషయాన్ని సూర్జేవాలా సీఎం, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.



రాష్ట్రంలోని హైడల్ ప్రాజెక్టులను

## పర్యవేక్షిస్తున్నాం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆధునీకరణ జరగాల్సి ఉంది
- “ఏడాదిలో 2వేల మెగావాట్ల అధిక విద్యుత్ డిమాండ్ ఏర్పడింది
- ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతోంది.

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, నాగార్జునసాగర్**

రాష్ట్రంలోని హైడల్ ప్రాజెక్టులన్నింటినీ పర్యవేక్షిస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆధునీకరణ - మిగతా3లో

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీ



- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు
- మీ ఆలోచనలు వినటానికి, ఆవిష్కరణల గురించి తెలుసుకోవడానికి ఇక్కడకు వచ్చా
- గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగింది
- ‘విద్యుత్ సంస్కరణలని దేశంలో తొలిసారి ప్రారంభించింది నేనే.
- సంస్కరణలు అమలు చేసిన కారణంగా అప్పట్లో అధికారం కోల్పోయాను
- ఎనర్జీ తయారీ ఖర్చును ఎలా తగ్గించాలని ఆలోచిస్తున్నాం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

ఏపీని హైడ్రోజన్ వ్యాలీగా మారాలని నిర్ణయించామని.. అందుకు అవసరమైన టెక్నాలజీ మీరు తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు దిశానిర్దేశం చేశారు. మీ ఆలోచనలు వినటానికి, ఆవిష్కరణల గురించి తెలుసుకోవడానికి ఇక్కడకు వచ్చానని చెప్పుకొచ్చారు. రెండు రోజులు పాటు మీరు ఇక్కడ ఉంటారని తెలిపారు. గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగిందని వ్యాఖ్యానించారు. శుక్రవారం అమరావతి యూనివర్సిటీలో జరిగిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో వివిధ కంపెనీల సీఈవోలతో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. ఈ సదస్సులో గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం, ప్రస్తుతం ఉన్న అవసరాలకు అనుగుణంగా గ్రీన్ హైడ్రోజన్‌తో విద్యుత్తు ఉత్పత్తికి ఉన్న - మిగతా3లో



## మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మసూద్ అజార్ ‘జాడ’ కనిపెట్టేశారు!

- పాక్ చెబుతున్నది ఎంతమాత్రం నిజం కాదనే విషయాన్ని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు తేటతెల్లం చేశాయి
- మసూద్ అజార్ పాక్‌లో ఉన్న విషయాన్ని భారత్ ఇంటెలిజెన్స్ నిఘా వర్గాలు పసిగట్టేశాయి.



## 10 ఏళ్లుగా ఈ ప్రభుత్వం మా బావను వెంటాడుతోంది

- ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఛార్జిషీటు దాఖలు చేసిన సంగతి తెలిసిందే.
- దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటా

# నేను సవాల్ స్వీకరిస్తున్నా.. చర్చకు రమ్మంటే పారిపోయావు



- తిప్పి తిప్పి కొడితే నువ్వు కూడా మూడు ఫీట్లు లేవు..
- సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఫైర్
- మా జగదీశ్ రెడ్డిని పట్టుకుని మూడు ఫీట్లు అన్నడు రేవంత్ రెడ్డి.
- ఆయనేదో పెద్ద అమితాబ్ బచ్చన్ అన్నట్టు
- కొద్దిగా నీకు కూడా టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి
- ఎత్తెత్తు షూ వేసుకుని.. ఎత్తెత్తు కుర్చీలో కూర్చోగానే పెద్దోడివి అయిపోతావా..?
- మిస్ వరల్డ్ పోటీలు పెట్టి.. మిస్ ఇంగ్లండ్‌ను ఇద్దరు కాంగ్రెస్ నేతలు వేధించినట్లు వార్తలు వచ్చాయి.

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఖమ్మం**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఆయనేదో పెద్ద అమితాబ్ బచ్చన్ అన్నట్టు రేవంత్ రెడ్డి ఫీలవుతున్నాడు.. తిప్పి తిప్పి కొడితే నువ్వు కూడా మూడు ఫీట్లు లేవని సీఎంను ఉద్దేశించి కేటీఆర్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. మా జగదీశ్ రెడ్డిని పట్టుకుని మూడు ఫీట్లు అన్నడు రేవంత్ రెడ్డి. ఆయనేదో పెద్ద అమితాబ్ బచ్చన్ అన్నట్టు. తిప్పి తిప్పి కొడితే నువ్వు మూడు ఫీట్లు లేవు. నువ్వేదో పెద్ద పోటుగాడిలాగా మూడు ఫీట్లు అని డైలాగులు. మనది మనం మరిచిపోతే ఎట్ల. కొంచెం ఎత్తు కుర్చీలో కూర్చోగానే అంత టెంపర్ వస్తదా..? కొద్దిగా నీకు కూడా - మిగతా3లో



## ‘కూటమి నాయకుల అరాచకాలను ప్రశ్నించాలి’

- రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనియంగా ఉంది
- చంద్రబాబు వంద అబద్ధాలు చెపితే... లోకేష్ 200 అబద్ధాలు చెబుతున్నాడు
- గతంలో స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టాలని చెప్పిన లోకేష్ ఇప్పుడు అదే మీటర్లు పెట్టడం ఎంతవరకు సమంజసం
- వైఎస్సార్‌సీపీ ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ

# చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ కార్యక్రమం





**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 18:**
శ్రీకాళహస్తి ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ,అధికారం చేపట్టాక ప్రజలను మోసం చేస్తున్న టిడిపి కూటమి ప్రభుత్వ తీరును ఎండగడుతూ చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ కార్యక్రమాన్ని శుక్రవారం శ్రీకాళహస్తి పట్టణం, సరస్వతి ఆడిటోరియం నందు మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి చిత్తూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి ,ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు బాగుండాలని మా శత్రువు పార్టీ అయినా కూడా తెలుగుదేశం వారికి మంచి చేశాను కానీ నేడు శ్రీకాళహస్తిలో ఆ పరిస్థితి లేదు. చివరకు తెలుగుదేశం వాళ్ళు ఈరోజు జరుగుతున్న కార్యక్రమం కోసం కట్టిన బ్యానర్లను కూడా చూసి భయపడుతూ మున్సిపల్ అధికారులు ముందు పెట్టుకొని అన్నిటిని తొలగించడం చూస్తుంటే హామీలు అమలు చేయలేదని ప్రజలు వాళ్ల మీద తిరగబడతారని భయం స్పష్టంగా కనిపిస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకిరాగానే శ్రీకాళహస్తి మండలం ఎంపేడు గ్రామం లో 45 ఇళ్ళు ధ్వంసం చేశారు.కొత్త ఖండ్రిగ గ్రామంలో 20 కుటుంబాలు ఊరు వదిలి వెళ్లిపోయాయి. ఇటువంటి అరాచక పాలన గత చరిత్రలో ఎప్పుడు చూడలేదు. ఈరోజు చేస్తున్న టిడిపి నాయకులు అరాచకాలుకు శ్రీకాళహస్తి లో జగనన్న చెప్పిన 2.0 కంటే డబుల్ ఉంటుంది గుర్తు పెట్టు కోండి. వడ్డీ తో కాదు నేను చక్రవడ్డీతో సహాచెల్లిస్తా.ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సంస్కారం లేకుండా ఉంది నోటికి వచ్చినట్లు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడు అన్నిటికి కాలమే సమాధానం చెబుతుంది.రెడ్ బుక్ మీరు రాస్తే నేను బ్లడ్ తో డైరీ రాస్తున్నా. నా కార్యకర్తల జోలి కొచ్చిన ఏ ఒక్కరిని విడిచిపెట్టే ప్రసక్తే లేదు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఏ ఒక్క టీడీపీ నాయకులు, కార్యకర్తలకు అన్యాయం చేయలేదు.ఒక ఎమ్మెల్యేగా వెయ్యి ఇళ్లు కూల్చివేశావు. శ్రీకాళహస్తి చరిత్రలో ఏ ఒక్క ఎమ్మెల్యే ఇంతటి దారుణాలు చేయలేదు.నేను 20 వేల ఇళ్ల పట్టాలు ఇస్తే నువ్వు 40 వేల ఇళ్ల పట్టాలు ఇచ్చి పేదలకు మంచి చెయ్యాలి. ఇలా ఇల్లు కూల్చడం కాదు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 274 కేసులు హత్యాయత్నం, తప్పుడు కేసులు పెట్టారు. ఏ.టి పి అంటే ఆంధ్రా తమిళనాడు పార్సల్ సర్వీస్ శ్రీకాళహస్తిలో ఇటీవలే మొదలైంది. అన్నారు.పవన్ కల్యాణ్షూటింగ్‌లో బిజీగా ఉన్నట్లున్నాడు,చంద్రబాబు నాయుడుకు ఆపద వస్తే పవన్ కళ్యాణ్ వస్తాడు.మా బ్యానర్ చూస్తేనే మీరు బయపడిపోతే, సింహం లాంటి జగనన్న 2029లో వస్తే మీ పరిస్థితి ఏంటి.శ్రీకాళహస్తిలో గంజాయి విచ్చల విడిగా అమ్మకాలు పెరిగిపోయాయి అన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ,2024 జూన్ నెల నుంచి పథకాలు అందుతాయి అని ప్రమాణం చేశారు ఇప్పటికీ వాటి అమలు అతీగతీ లేదు.ప్రజలను ఆశచూపి, వంచించి మోసం చేశాడు చంద్రబాబు. ఇప్పటి వరకు చంద్రబాబు 90వేల కోట్లు హామీలకు ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఓడూరు గిరిధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు,బర్రి సుదర్శన్ రెడ్డి,కంఠ ఉదయ్ కుమార్, మాజీ బోర్డు మెంబర్స్ మున్నా రాయల్, బుల్లెట్ జై శ్యామ్ రాయల్,యువజన విభాగం అధ్యక్షుడు శ్రీవారి సురేష్, రేణిగుంట టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్,ఎస్సీ సెల్ అధ్యక్షులు పసల కృష్ణయ్య, డాక్టర్స్ వింగ్ ప్రెసిడెంట్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ యాదవ్ లాంటి యువ నాయకుడు

**తెలుగుదేశం పార్టీకి చాలా అవసరం...**
**90 ఎంఎల్ బ్యాచ్ మాటలను పట్టించుకోవద్దండి...**
**అభివృద్ధికి అందరూ సహకరించండి...**
**ఎమ్మెల్యే డాక్టర్ థామస్**



**చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 18:**
ఎట్టెరి హరీష్ యాదవ్ లాంటి యువ నాయకుడు తెలుగుదేశం పార్టీకి చాలా అవసరం అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు.. హరీష్ యాదవ్ తో పాటు వారి బంధువులు హరీష్ యాదవ్ బావ వారి కుటుంబం అందరూ మొదటి నుంచి తెలుగుదేశం పార్టీలో ఉంటున్నారు అయితే కొన్ని కారణాలవల్ల కొంతకాలం వైసీపీలో ఉన్నారు మరలా తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేశారు... నేను ఎమ్మెల్యేగా ఏ కార్యక్రమం చేపట్టిన అందులో ఎక్కడ రాజీ పడకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నటువంటి యువ నాయకుడు హరీష్ యాదవ్.. అలాంటి యువ నాయకుడు నాతో ఉండడం చాలా గర్వించదగ్గ విషయం ఇలాంటి యువ నాయకుడు హరీష్ యాదవ్ పైన 90 ఎం.ఎల్ బ్యాచ్ బురదజల్లే కార్యక్రమం చేపడుతూనే ఉన్నారు... అలాంటి 90 ఎం.ఎల్ బ్యాచ్ మాటలను గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పట్టించుకోవద్దండి.. అభివృద్ధి ఏది కావాలన్నా నా దృష్టికి తీసుకురండి అభివృద్ధి చేస్తాం..... గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు.

## సుపరిపాలన తొలి అడుగు

### ఇంటింటి సర్వేలో తెలుగు తమ్ముళ్లు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 18:**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ నారా లోకేష్ బాబు సూచనల మేరకు, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీ ఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం,టిడిపిరాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు పర్యవేక్షణలో కుప్పం పట్టణం దలవాయి కొత్తపల్లి పరిధిలో 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, కో ఇంచార్జి తిరుమగళ్ల ఆధ్వర్యంలో 183, 184 బూతుల పరిధిలో యూనిట్ ఇంచార్జి నభి, బూతు ఇంచార్జీలు సుభాన్ బాబు, ఉమాశంకర్, పార్టీ అధ్యక్షులు సాయికుమార్, డి.వి. భాస్కర్, నాయకులు ఆర్ముగం ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు.

**ఎన్టీఆర్ కాలనీకి త్రాగునీటి సరఫరాకు**

## పైపులైను ఏర్పాటు పనులు ప్రారంభం



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 18:**
కుప్పంనియోజకవర్గం లోని రాళ్ళబూదు గురుగ్రామంలో ఎన్టీఆర్కాలనీకి తాగునీటి సరఫరా కోసం కోనేరు వద్ద ఉన్న బోరు నుండి ఎన్టీఆర్ కాలనీ వరకు శుక్రవారం యూనిట్ ఇంచార్జ్ ఆర్ఎస్ మనీ స్థానిక నేతలు బియ్యం కుమార్ బసవరాజు బిఎస్ఎన్ఎల్ మురళి ఖలీమ్ ఎం. ఆర్. నారాయణ అశోక్,శ్రీను, ఆనంద్ రమేష్ పంచాయతీ సెక్రటరీ తదితరులు పూజాది కార్యక్రమాల్ని నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ త్రాగునీరు పైప్ లైన్ మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే పులివర్తి నాని అమ్మ మృతి నివాళులు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 18:**
చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని వాళ్ళఅమ్మ మరణించడంతో వారి స్వగ్రామం వెళ్లి సంతాపం ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ విప్ ఎమ్మెల్యే కంచర్ల శ్రీకాంత్ నానితో ఫోన్లో సంతాపం తెలపడం జరిగింది. కార్యక్రమంలో కుప్పం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, కౌన్సిలర్ ఎం.ఆర్. సురేష్, ఎక్స్ ఎంపిటిసి ఉమాపతి, నరేష్ పాల్గొన్నారు.

## శాకంబరీగా భక్తులకు దర్శనం ఇచ్చిన దుర్గమ్మ



**వీకోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 18:**
వీ.కోటపట్టణం దుర్గానగర్లో వెలిసి యుండు శ్రీదుర్గామాత ఆలయం నందు ఈరోజు ఆషాఢ అష్టమి శుక్రవారంను పురస్కరించుకుని దుర్గమ్మ అమ్మవారిని శాఖంబరిగా అలంకరణ చేపట్టారు. ఉత్తరాయణం ముగిసి దక్షిణాయం ప్రారంభం కానున్న తరుణంలో అమ్మవారి కృపతో ఈ ప్రాతలో సమృద్ధిగా వర్షాలు కురవాలని.. అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని, లోకకళ్యానార్థం విశేష పూజలు నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి పలు రకాల అభి షేకాలు విశేష పూజలు నిర్వహించి మహామంగళ హారతి ఇచ్చారు. సాయంత్రం అమ్మవారిని అనేకరకాల కూరగాయలతో శాఖాంబరిగా కొలువు తీర్చి. కుంకుమార్చన. మహామంగళ హారతి ఇచారు. ఆలయ ప్రధాన అర్చకులు భాస్కర్ శర్మ నేతృత్వంలో వేద పండితుల మంత్రోత్సారనల నడుమ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు హాజరై అమ్మవారి ఆశీస్సులతో పాటు తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మ వారి కృపకు పాత్రులు అయినారు.

## నియోజకవర్గ వ్యాప్తంగా మంచి నీటి వసతి కల్పించడమే

### నా మొదటి ప్రాధాన్యం ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 18:**
శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఊరుందూరు హరిజనవాడ నందు బస్ షెల్టర్ ను ప్రారంభించారు. తొట్టంబేడు మండలం చేమూరు, రాంబట్లపల్లి, గొట్టిపూడి, కనపర్తి గ్రామాలలో గ్రీన్ పానల్ వారు సి.ఎస్ .ఆర్ ఫండ్స్ ద్వారా నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్.ఓ ప్లాంట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే .అనంతరం గొట్టిపూడి ఎస్టి కాలనీ నందు ఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పొట్టి శ్రీరాములు స్మృతివనంకు స్థలం కేటాయింపుపై హర్షం.



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 18:**
అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతివనం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం 6ఎకరాల 80 సెంట్లుస్థలం కేటాయింపుపై కుప్పం లోని ఆర్యవైశ్యులు హర్షంవ్యక్తం చేశారు.శుక్రవారం స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏ.పీ ఎస్.ఆర్టీసీ వైస్‌చైర్మన్ పి.ఎస్ మునిరత్నం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ బి.ఆర్ సురేష్‌బాబు, ఆర్యవైశ్యసోదరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మాట్లాడుతూ రాజధానిలో పొట్టి శ్రీరాములు ట్రస్ట్‌కు స్థలం కేటాయించి58 అడుగుల విగ్రహాన్ని నెలకొల్పి స్మృతివనం ఏర్పాటు చేయడం, ఆర్య వైశ్యులందరికీ ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సోదరులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, మంత్రి లోకేష్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారామ్, గిరిధర్ బాబు, తెలుగుదేశం, బీజేపీ నాయకులు తులసీ నాథ్, జనసేన నాయకులు నరేష్, కూటమి నాయ కులు, పెద్ద ఎత్తున ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

## ఒడ్డువంక షెడ్యూల్డ్ తెగల కాలనీ(ఎస్టీ )లో పూర్తి స్థాయి

### సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 18:**
ఉన్నతఅధికారుల ఆదేశములమేరకుఎస్టీ కాలనీలలో షెడ్యూల్డ్ తెగలవారికి కావల సిన సౌకర్యాలను గుర్తించడములో భాగం గా ఈ శుక్రవారం శివరామపురం గ్రామ పంచాయతీలో గల ఒడ్డువంక గ్రామంలో ఎంపీడీవో కుమార్ పర్యటించారు.ఈ సంధర్భము గాఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశముల మేరకు షెడ్యూల్డ్ తెగల కాలనీలో నివసిస్తున్న వారికి వ్యక్తిగత,సామాజిక అవసరములను గుర్తించుట కొరకు సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపీడీ వో తెలిపారు.ఒడ్డువంక గ్రామస్తులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి సర్వేతీరును పరిశీలించారు. ప్రజలకు అవసరమైన వ్యక్తిగత అవసరములైన రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఫించనులు, హౌసింగ్ తది తర పథకాలకు అర్హులైన వారి జాబితా పంపబడునని మరియు ఎస్టీ కాలనీకి అవసరమైన రోడ్డు, త్రాగునీరు మంజూరు కు ప్రణాళికలు తయారు, చేసి ఉన్నత అధికారులకు పంపుతామని ఎంపీడీవో తెలిపారు. షెడ్యూల్డ్ తెగల కాలనీలలో జరుగుతున్న ఈ సర్వేకు సహకరించ వలసినదిగా ఎంపీడీవో కోరారు. ఎస్టీ జనాభా అధికముగావున్న ఇతర ప్రాంతములలో కూడా సర్వే నిర్వహిస్తామని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఆనంద రెడ్డి, యశోధ భాస్కర్, శేఖర్, ప్రకాష్, సూరి, బాలకృష్ణ, శివ, స్థానిక పంచాయతీ కార్యదర్శి గిరి బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శంకర్ రెడ్డిని కలిసిన అలివేలుమంగాపురం తెలుగు తమ్ముళ్లు



**సత్యవేడు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 18:**
తిరుపతి జిల్లా సత్యవేడు తెలుగుదేశం పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డిని సత్యవేడు మండలంలోని అలిమేలమంగపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు శుక్రవారం తిరుపతిలోని శంకర్‌రెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు, నియోజకవర్గానికి నూతన కోఆర్డినేటర్‌గా నియామకమైన శంకర్ రెడ్డిని దుశ్యాలవతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు, స్థానికంగా రాజకీయ అనిశ్చితి నేపథ్యంలో శంకర్ రెడ్డి నియామకం కొండంత బలాన్ని చేకూర్చుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం టిడిపి విజయకేతనంలో శంకర్ రెడ్డితో కలసి అడుగులు వేస్తామని నాయకులు పునరుద్ఘాటించారు, అదేవిధంగా గ్రామంలో స్థానిక సమస్యలు రోడ్లు మౌలిక వసతులు గురించి శంకర్ రెడ్డికి వివరించారు, వాటన్నిటిని సాధ్యాసాధ్యాలను పరిశీలించి సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి (చిట్టి రెడ్డి), ప్రభాకర్ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, కోటిరెడ్డి, దాము యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ మహాసభలను విజయవంతం చేద్దాం



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 18:**
అన్నమయ్య జిల్లా పీలేరు ఈనెల 10వ తేదీ మదనపల్లిలో జరుగు సీపీఐ 2వ మహాసభలను విజయవంతం చేయాలని అన్నమయ్య జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ తెలిపారు. సీపీఐ జిల్లామహాసభల కరపత్రాలు సీపీఐ -ఏఐ టీయూసీ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ జిల్లాలో మూతపడిన పరిశ్రమలు తెరిపించి నూతన పరిశ్రమలు ఏర్పాటుచేసి జిల్లాలోని యువతకు ఉపాధిఅవకాశాలు కల్పించాలని కోరారు. ఆటో, హమాలీలకు భవణ నిర్మాణకార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.మామిడి, టమోటా, బొప్పాయి ఆధారిత పరిశ్ర ులు, టూరిజం హబ్ ఏర్పాటు చేయాలని జిల్లా సమగ్రా భివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ 10వేల కోట్లు రూపాయలు ఖర్చు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, ఏఐటీయూసీ హమాలీ యూనియన్ నాయకులు పి.వి రమణ,దాము, వెంకటేష్, రామచంద్ర, మల్లికార్జున, సురేష్,మురళి తదితరులు పాల్గొన్నారు.

## వైష్ణవిదేవి ఆలయంలో శుక్రవారం పూజలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 18:**
మండలంలోని పంచాయతీ కేంద్రం పుదీపట్లలో గల శ్రీ స్వయంభు వైష్ణవి దేవి ఆలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకురాలు శ్రావణి ఆధ్వర్యంలో ఉదయాన్నే పలు రకాల పుష్పాలతో జలాలతో అమ్మవారిని అభిషేకించారు. అనంతరం విశేష అలంకరణ నిర్వహించారు. ఆలయంతో పాటు అభయ ఆంజనేయస్వామి నాగభైరవ స్వాములను సైతం విశేష పూజలు నిర్వహించి అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలించిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది ఉభయ దారులుగా మదనపల్లికి చెందిన వాసవి క్లబ్ తరపున లలితా సహస్రనామం ఖడ్గమాల పారాయణం చేశారు. అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించుకున్నారు. దేవాలయ నిర్మాణకర్త వినోద్ కుమార్ రెడ్డి భక్తులకు అమ్మవారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

## శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకం

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జులై 18:**



శక్తిస్వరూపిణి బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకాన్ని నిర్వహించారు. శుక్రవారం ఆల యంలో అర్చక వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషాలు రాహుకాల సమయంలో దంపతులమధ్య మరిన్ని కార్యక్రమాలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నుంచి కాకుండా తమిళనాడు తెలంగాణ కర్ణాటకరాష్ట్రాల నుంచి అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అమ్మవారి దర్శనానంతరం భక్తులందరికీ ఉచిత అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

## రీజినల్ సైన్స్ సెంటర్‌లో శ్రీభువన విద్యాలయం

### విద్యార్థులకు ద్వితీయస్థానం గౌరవం

**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై18:**
అన్నమయ్యజిల్లా పిలేరు శ్రీభువన విద్యాలయం విద్యార్థులు, తిరుపతి రీజినల్ సైన్స్ సెంటర్‌లో నిర్వహించిన ఉపగ్రహ తయారీలో పాల్గొన్నారు.




శుక్రవారం జరిగిన క్విజ్ పోటీలో మొత్తం16 పాఠశాలలు పాల్గొనగా, పీలేరు శ్రీభువన విద్యాలయం విద్యార్థులు రెండవస్థానం సాధించి ప్రతిభనుచాటారని. ఈ విజయంతో తమ పాఠశాల పేరు గర్వపడేలా చేశారని శ్రీభువన విద్యాలయం కరస్పాండెంట్ ఉమారమా దేవి, ప్రిన్సిపల్ గుణాలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులుఇతర పాఠశాలలతో అనుసంధానం కలుపుతూ, విజ్ఞాన మార్పిడి చేసుకునే అవకాశా న్ని పొందారు. భవిష్యత్తులో మరిన్ని శాస్త్రీయ రంగాలలో శిక్షణ, ప్రయోగాలు, అన్వేషణ కోసం శ్రీభువన విద్యాలయం కట్టుబడి ఉందని తెలిపారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# నేను సవాల్ స్వీకరిస్తున్నా.. చర్చకు రమ్మంటే పారిపోయావు.

-మొదటిపేజీ తరువాయి

టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఎత్తెత్తు షూ వేసుకుని.. ఎత్తెత్తు కుర్చీలో కూర్చోగానే పెద్దోడివి అయిపోతావా..? అమితాబ్ బచ్చన్ అయిపోతావా..? అని సీఎం రేవంత్‌ను కేటీఆర్ నిలదీశారు. మిస్ వరల్డ్ పోటీలు పెట్టి.. మిస్ ఇంగ్లండ్‌ను ఇద్దరు కాంగ్రెస్ నేతలు వేధించినట్లు వార్తలు వచ్చాయి. నన్ను వేశ్యలాగా చూశారని, ఇంత నికృష్టపు ప్రభుత్వం ఎక్కడా లేదంటూ పోటీల్లో నుంచి మధ్యలో వెళ్లిపోయినట్లు ఆమె పేర్కొన్నారు. కనీసం ఆ నేతలపై యాక్షన్ తీసుకున్నావా..? రాష్ట్ర పరువు అంతర్జాతీయంగా మంట గలిపినందుకు ఆడకూతుర్లకు క్షమాపణలు చెప్పావా..? నీదో ప్రభుత్వం.. నువ్వో ముఖ్యమంత్రివి. రోత మాటలు, నికృష్టపు డైలాగులతో వైఫల్యాలను దాచుకుంటున్నావ్ అని కేటీఆర్ మండిపడ్డారు. వెన్నుపోటు పోవడం అనేది రేవంత్ రెడ్డి కొత్తేం కాదు.. వెన్నతో పెట్టిన విద్య.. నమ్మి ఓటేసిన పాపానికి దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా రాష్ట్ర ప్రజల గొంతు కోసిన కసాయి రేవంత్ రెడ్డి. నాడు నోట్ల కట్టలతో అడ్డంగా దొరికిండు. ఈ రోజు ప్రజల నోట్లో మట్టి కొడుతుండు. త్యాగాలు, పోరాటాలు, బలిదానాలతో ఏర్పడ్డ ఈ తెలంగాణకు ఇలాంటి నికృష్టుడు మనకు సీఎంగా ఉండడం మనందరికీ అవమానం. కేసీఆర్ ప్రభుత్వంలో పదేండ్లు రైతు పొలంలో నీళ్లు ఉండాలి కానీ రైతు కళల్లో నీళ్లు ఉండకూదని నీళ్లు ఇచ్చాం. అనుక్షణం తపించి.. కేసీఆర్ ప్రాజెక్టులు కట్టారు. రైతుబంధు, రైతుబీమా పెట్టి తెలంగాణ రైతులను నంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లిండు. దాని గురించి కూడా రేవంత్ చిల్లర మాటలు మాట్లాడిండు. బనకచర్ల విషయంలో అడ్డంగా దొరికిపోయిండు కాబట్టి.. కుర్తిలో పడ్డ ఎలుకలా కొట్టుకుంటున్నడు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

**నీ మనువడి మీద ఒట్టేసి చెప్పు.. ఆ ముగ్గురు మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయడం లేదా..? రేవంత్‌కు కేటీఆర్ సూటి ప్రశ్న**

తన సీఎం సీటుకు ఎసరు పెడుతారనే భయంతో ముగ్గురు



మంత్రుల ఫోన్లను రేవంత్ రెడ్డి ట్యాప్ చేయిస్తున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ముగ్గురు మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయడం లేదాని నీ మనువడి మీద ఒట్టేసి చెప్పే ధైర్యం ఉందా..? అని కేటీఆర్ నిలదీశారు. ఖమ్మం జిల్లాలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. దమ్ముంటే, మగాడివి అయితే చెప్పు. నీ సీటుకు ఎవడు ఎసరు పెడుతాడో అని చెప్పి ఇవాళ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అదే విధంగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోన్లు నువ్వు ట్యాప్ చేయడం లేదా..? బయటకొచ్చి నేను వీళ్ల ఫోన్లు ట్యాప్ చేయట్లేదని నీ మనువడి మీద ఒట్టేసి చెప్తావా..? అని రేవంత్‌ను కేటీఆర్ నిలదీశారు. రాష్ట్రంలో వేలాది మంది ఫోన్లు ట్యాప్ చేస్తున్న మాట వాస్తవం కాదా..? లై డిటెక్టర్ ముందు కూర్చుని చెప్తావా..? మగాడివి అయితే రా. దమ్ముంటే బయటకొచ్చి ఒట్టేసి చెప్పు. చేసేది గలీజ్ పనులు.. మీదికెళ్లి పెద్ద పెద్ద మాటలు. ఓ గల్లీ రౌడీలాగా ఢిల్లీకి పోయి సిల్లీ మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రికి ఒక్కటే చెప్తున్నా.. ఇప్పటికి 50 సార్లు ఢిల్లీకి పోయావు.. 50 పైసలు అయినా వచ్చాయా..? ఢిల్లీకి పోవడం చీకట్లో మోదీ, అమిత్ షా కాళు పట్టుకోవడం. రాహుల్ గాంధీ ఏమో నిన్ను దేకట్లేదు. అపాయింట్‌మెంట్ ఇస్తలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. నేను సవాల్ స్వీకరిస్తున్నా.. చర్చకు రమ్మంటే పారిపోయావు. మళ్లీ నన్ను అంటడు పారిపోయానని. కానీ పారిపోయి ఢిల్లీలో దాక్కున్నది నువ్వు. సొంత ఛాలెంజ్‌ను కూడా స్వీకరించలేదు నువ్వు. ఎప్పుడంటే ఎప్పుడు.. ఎక్కడంటే ఎక్కడ చర్చకు రెడీ. హామీలు అమలు చేయలేవు.. ఆ దమ్ము లేదు. పనికిమాలిన వితండవాదాన్ని ప్రజలు పట్టించుకోకండి. నికృష్ట రాజకీయాన్ని తప్పకుండా నిలదీయాలి. రానున్న రోజుల్లో గల్లా పట్టి అడగాలి అని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# పాలమూరు అంటే ఎందుకింత చిన్నచూపు?

-మొదటిపేజీ తరువాయి

ఇవ్వాల్సిన పరిహారం ఎందుకు ఇవ్వలేదు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ మాట తప్పారు. అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదు. కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా? ఇప్పుడు దుఃఖం వస్తోందని కేసీఆర్ అంటున్నారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు వస్తుంటే దుఃఖం వస్తోందా? పాలమూరు బిడ్డ 20 ఏళ్లు సీఎంగా ఉండాలని ఈ జిల్లా కంకణం కట్టుకున్నందుకు దుఃఖమొచ్చిందా? పాలమూరు వాసులు చేపలు పట్టుకోవాలి.. చెప్పులు కుట్టుకోవాలా? మీ పిల్లలు రాజ్యాలు ఏలాలా? పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు? కేసీఆర్‌కి మద్దతిస్తున్న ఆ పార్టీ జిల్లా నేతలు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డికి సిగ్గుండాలి.

**2034 వరకు పాలమూరు బిడ్డే సీఎం**

భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదు? కల్వకుర్తి,



నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టుల పరిస్థితి ఏమైంది? ఒక్క కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారు. 2019లో కడితే.. 2023లో అది కూలింది. చిన్నగుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్టు నిర్మించుకుంటాడు. 2034 వరకు పదేళ్లపాటు పాలమూరు బిడ్డ సీఎంగా ఉంటాడు. కేసీఆర్.. ఈ విషయాన్ని డైరీలోనో.. నీ గుండెలపైనో రాసుకో. పాలమూరు నుంచే ప్రజా ప్రభుత్వాన్ని నడుపుతా. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసే బాధ్యత తీసుకుంటా. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నాది. ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందలకోట్లు ఖర్చు అయినా.. ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

**మా ప్రాజెక్టులను అడ్డుకోవద్దు.. చంద్రబాబుకు రేవంత్ విజ్ఞప్తి**

తెలంగాణలోని ప్రాజెక్టులను అడ్డుకోవద్దని ఏపీ సీఎం చంద్రబాబుకు రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. "చంద్రబాబూ.. మీరు విజ్ఞులు. మీరే కల్వకుర్తి మొదలుపెట్టారు. మీరు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పాలమూరు-రంగారెడ్డి మొదలైంది. మీ కాలంలో మొదలుపెట్టిన ప్రాజెక్టులను అడ్డుకోవడం ఏం న్యాయం? చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నా. పాలమూరు-రంగారెడ్డి, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను అడ్డుకోవద్దు. నాడు పాలమూరును మీరు దత్తత తీసుకున్నారు. చంద్రబాబూ.. మీరు బాధ్యతగా ఉండండి.. మమ్మల్ని బతకనీయండి. రాయలసీమ ఎత్తిపోతలను రద్దు చేయాలని కోరుతున్నా" అని సీఎం అన్నారు.

# ప్రైవేటు హాస్టల్స్ పై ఫోకస్.. ప్రభుత్వం హాస్టల్స్ సంగతేంటీ

**హైదరాబాద్ :** ప్రైవేట్ హాస్టళ్లలో పరిస్థితి, వాటిలో విద్యార్థులు, ముఖ్యంగా అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యల విషయంలో ఎప్పటి నుంచో చర్చ నడుస్తోంది. అయితే కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థలకు చెందిన హాస్టళ్లలో విద్యార్థులు అత్యంత దయనీయమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నట్లు ప్రత్యక్షంగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన తెలంగాణ వుమన్ అండ్ చైల్డ్ కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద తనిఖీలు చేయడం వల్ల బట్టబయలయ్యాయి.తమ పిల్లలకు మెరుగైన విద్య అందించాలనే తపనతో లక్షల రుపాయాలు వెచ్చిస్తూ, సుదూర ప్రాంతాలకు చెందిన వారు సైతం కార్పొరేట్ విద్యా సంస్థలలో చేర్పిస్తున్నారు. కాని అందుకు తగిన విధంగా విద్యార్థులకు వసతులు కల్పించే విషయంలో యాజమాన్యాలు అనుసరిస్తున్న తీరు కల్లారా చూస్తే తప్ప తెలియదు. ప్రధానంగా ఈ విద్యా సంస్థల వైపు అధికారులు కన్నెత్తి చూడరు. లోపల ఏం జరుగుతుందో బయటికి తెలియకుండా జాగ్రత్త పడతారు. అవసరమైతే విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకునే విషయంలో వెనుకాడరనే విమర్శలున్నాయి. కనీసం తల్లిదండ్రులను కూడా లోపలికి అనుమతించకపోవడం. వారు ఏ పరిస్థితులలో హాస్టళ్లో ఉంటున్నారు. ఎలా, ఏం తింటున్నారు.. అనే విషయాలపై బయటికి ఎవరు చెప్పినా, వారిని మానసిక వేధించడం, పనిష్మెంట్ కింద సస్పెండ్ చేయడం లాంటి దుర్మార్గపు పోకడలను అనుసరిసరిస్తున్నట్లు కమిషన్ చైర్ పర్సన్ పరిశీలనలో బయటపడ్డాయి. కాని వారిపై చర్యలు తీసుకునే ధైర్యం గత ప్రభుత్వాలు చేయలేదు. ఈ ప్రభుత్వమైనా ఆ దిశలో అడుగులు వేయాలని




కోరుకుంటున్నారు.అయితే ప్రైవేట్ హాస్టళ్లలో మాత్రమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ హాస్టళ్లను తనిఖీ చేయడం లేదని, అక్కడి పరిస్థితి, అక్కడ ఉన్న విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవాలనే ప్రశ్న ఉదయించడం సర్వసాధారణమే. కాని అందుకు ఆమె ధీటైన సమాధానం చెప్పారు. కేవలం ప్రైవేట్ సంస్థలు కాకుండా ప్రభుత్వ హాస్టళ్లు విజిట్ చేసిన సందర్భాలను గుర్తు చేస్తూ ఒక ఇంటర్వ్యూలో యాంకర్ అడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు. అయితే వాటి పరిస్థితి లక్షలు పెట్టి చదివిస్తున్న హాస్టళ్లతో పోల్చడం సమంజసం కాదు. ప్రభుత్వ హాస్టళ్లలో పరిస్థితి అనుకున్న స్థాయిలో మెరుగ్గా లేకపోయినా, ప్రైవేట్ హాస్టళ్లలలో పరిస్థితి మరీ దయనీయంగా కనిపిస్తోంది.కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద విషయానికి వస్తే, ఒక ఉన్నతాశయంతో జెడ్పీటీసీగా ఎన్నికై రాజకీయాల్లోకి వచ్చిన ఆమె కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాలుగా సేవలందిస్తు వస్తున్నారు. రాజకీయ ఉద్దండులు మాజీ మంత్రి ఎమ్మెస్సార్ శిష్యురాలిగా, దివంగత రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో మాట తప్పని, మడమ తిప్పని సిద్ధాంతాన్ని పునికిపుచ్చుకున్ననేరెళ్ల శారద వేసే ప్రతి అడుగుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు మంత్రులు బలమైన ప్రోత్సా హాన్ని అందిస్తున్నట్లు ఆమె ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. ముక్కుసూటిగా మాట్లాడే తత్వం, అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించడంతో పాటు సమస్యలను ఆకలింపు చేసుకొని వాటి పరిష్కారానికి ఎంతదూరమైన వెళ్లేందుకు వెనుకాడని మనస్తత్వం వుమన్ కమిషన్ చైర్ పర్సన్ పదవిలో రాణించేందుకు దోహదపడింది.ఏ సమస్యనైనా చెప్పుకోలేక, లోలోపల కుమిలిపోతూ బాధ అనుభవిస్తున్న విద్యార్థినుల సమస్యలను పట్టించుకోవడం, తామున్నామన్న భరోసా కల్పించే విషయంలో ఒక బలమైన అడుగు పడిందని భావించవచ్చు. అయితే ఒకేసారి పూర్తిగా ప్రక్షాళన సాధ్యం కాకున్నా, అంచెలంచెలుగా మార్పుకు ఈ అడుగు శ్రీకారం కావాలని, ఇలాంటి ప్రయత్నానికి అందరి మద్దతు ఉంటేనే పరిస్థితులు మారుతాయని పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

## యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ విస్తరణ



**హైదరాబాద్:** వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు. కేంద్రం ఎన్ని సార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది. కాజీపేట యూనిట్‌ను కోచ్, వ్యాగన్లు నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నాం. బడ్జెట్ కూడా రూ.200 కోట్లతో ప్రారంభమై మరో రూ.200 కోట్లు పెరిగింది. కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3వేల ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రానికి అనేక కొత్త రైళ్లు మంజూరు అవుతున్నాయి. జోధ్‌పూర్, కచ్, అహ్మదాబాద్‌కు నేరుగా రైలు సర్వీసులు వస్తాయి. ఎంఎంటీఎస్‌ను యాదగిరిగుట్ట వరకు విస్తరించాలని నిర్ణయించాం. ఎంఎంటీఎస్ విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయి" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీ

-మొదటిపేజీ తరువాయి

అవకాశాల గురించి సీఎం చర్చించారు. ఈ సదస్సుకు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, సీఎస్ విజయానంద్, ఇంధన రంగానికి చెందిన వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

**దేశంలో విద్యుత్ సంస్కరణలని తొలిసారి ప్రారంభించా..**

'విద్యుత్ సంస్కరణలని దేశంలో తొలిసారి ప్రారంభించింది నేనే. సంస్కరణలు అమలు చేసిన కారణంగా అప్పట్లో అధికారం కోల్పోయాను. ఎనర్జీ తయారీ ఖర్చును ఎలా తగ్గించాలని ఆలోచిస్తున్నాం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజ్‌పై దృష్టి సారించాం. విద్యుత్ తయారీ సంస్థలు ఈ విషయంపై పరిశోధనలు చేయాలి. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలి. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్‌కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. 500 గిగావాట్ల హరిత విద్యుత్ తయారీ చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ లక్ష్యంగా నిర్దేశించారు. నీతి అయోగ్ కూడా దీనిపై దృష్టి సారించింది. మీ అందరికీ బెస్ట్ ప్లేస్ ఏపీలోనే ఉంది.. కాబట్టి మీరు అందరూ ముందుకు రావాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు.

## క్రెడిట్ వార్ షురూ

-మొదటిపేజీ తరువాయి

మొదటి లిఫ్ట్ పంప్ హౌస్ నుంచి గోదావరి జలాలు ప్రవహించాయి. సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల ఆలస్యం కావడంతో.. పంటలు ఎండకుండా గోదావరి జలాలను విడుదల చేసినందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.ఇదంతా తమ కష్టమే అంటోంది బీఆర్ఎస్. గతంలో కేసీఆర్ ముందుచూపుతో గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలించి సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ఫలాలు రైతులకు అందడం సంతోషంగా ఉందన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. సీతారామ ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసినట్టే, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి మోటార్లు ఆన్ చేసి సాగు నీటి కోసం ఎదురుచూస్తున్న రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు హరీష్. ఈమేరకు ఆయన చీలో పోస్ట్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ నుంచి జలాల విడుదల క్రెడిట్ తమదేనంటూ చెప్పకనే చెప్పారు హరీష్.ఇక కొద్ది రోజుల ముందు కల్వకుర్తి ప్రాజెక్టు నీటిని విడుదల చేశారు. అప్పుడు కూడా ఇలాంటి ట్వీట్‌తోనే పొలిటికల్ హీట్ పెంచారు హరీష్. సాగునీరందక అవస్థపడుతున్న లక్షలాదిమంది రైతులతో తరలివచ్చి మోటార్లు ఆన్ చేస్తామంటేగాని ప్రభుత్వంలో చలనం రాలేదని, తాము ప్రశ్నించాకే.. కల్వకుర్తి ప్రాజెక్టు నీటిని విడుదల చేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అది తమ విజయమే అంటూ తమ ఖాతాలో వేసేసుకున్నారు హరీష్‌రావు. బొట్టుబొట్టులో రాజకీయంతో తెలంగాణ పాలిటిక్స్ వేడెక్కాయి.

## కిరిటీ డ్యాన్స్‌కు మంచి మార్కులు

**హైదరాబాద్ :** ప్రముఖ పారిశ్రామికవేత్త, కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డి కథానాయకుడిగా పరిచయమైన సినిమా 'జూనియర్'. శ్రీ లీల హీరోయిన్. జెనీలియా కీలక పాత్ర చేశారు. కన్నడ స్టార్ రవిచంద్రన్, రావు రమేష్ తదితరులు నటించిన ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ అయింది'జూనియర్' ప్రీమియర్ షోస్ చూసిన జనాలు అందరూ చెప్పే మాటలో కామన్ పాయింట్ ఒక్కటే... కిరీటి డ్యాన్సులు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ అంటే తనకు ఇష్టమని సినిమా విడుదలకు ముందు కిరీటి చెప్పారు. డ్యాన్సుల్లో తన ఫేవరెట్ హీరో స్టైల్ ఫాలో అయ్యారు కిరీటి. యాక్షన్ సీక్వెన్సులు కూడా బాగా చేశారని పేరు వచ్చింది. నటుడిగా, హీరోగా ఆయనకు మంచి డెబ్యూ అని టాక్ వచ్చిందికిరీటి రెడ్డి డ్యాన్సులకు మంచి మార్కులు పడ్డాయి కానీ సినిమాకు మాత్రం సూపర్ హిట్, యునానిమస్ పాజిటివ్ టాక్ రాలేదు. కమర్షియల్ టెంప్లేట్, రొటీన్ ఫార్ములా కథతో సాగే సినిమా అని ప్రీమియర్స్ చూసిన ఆడియన్స్ చెబుతున్నారు. 'జూనియర్' ఫస్టాఫ్ కమర్షియల్ అయితే సెకండాఫ్ అంతా ఎమోషనల్‌గా సాగిందట. ఎన్నో సినిమాల్లో చూసిన సన్నివేశాలు మళ్ళీ మళ్ళీ తెరపై వచ్చినట్టు ఉన్నాయని కొందరు విమర్శలు చేస్తున్నారు. విలన్ క్యారెక్టర్ వీక్ అని కూడా టాక్ వచ్చింది.రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ పాటల్లో 'వైరల్ వయ్యారి' కొన్నాళ్లు వినిపించడం గ్యారెంటీ. ఆల్రెడీ విడుదలైన లిరికల్ వీడియోలో స్టెప్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కిరీటి, శ్రీ లీల పెయిర్ డ్యాన్స్ బాగా చేయడం కూడా కలిసి వచ్చింది. సినిమా చూసిన జనాలు కిరీటి గురించి మాట్లాడుతున్నారు తప్ప హిట్ అని మాత్రం అనడం లేదు. సోషల్ మీడియాలో టాక్ ఎలా ఉంది? ట్విట్టర్‌లో ఎవరెవరు ఎలా వేశారు? అనేది ఒక్కసారి చూడండి.

## వెలవెలబోతున్న సోషల్ మీడియా పాపం...రేవంత్

**హైదరాబాద్ :** మీ కష్టం పగోడికి కూడా రావద్దు సీఎం సార్.. ఎంత పాపం ఇదీ.. మరీ ఇంత ఘోరమా.. దేన్నైతే ఆయుధంగా మలిచి బీఆర్ఎస్ ను గద్దెదించాడో అదే ఆయుధంతో ఇప్పుడు బీఆర్ఎస్ కొడుతుంటే పాపం రేవంత్ రెడ్డి ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు.. తట్టుకోలేకపోతున్నాడు. వేదికలపై ఇదే చెప్పుకొని బాధపడుతున్నాడు. సాధారణంగా అధికారంలో ఉంటే కొండంత బలం ఉంటుంది. ఆ బలంతో ఏమైనా చేయవచ్చు. ఈ కారు రేసింగ్ లో కేటీఆర్ ను జైలుకు పంపే సదావకాశం వచ్చినా రేవంత్ ఆ ధైర్యం చేయలేదు. ఎందుకంటే దాని వల్ల నష్టమే తప్ప లాభం లేదని స్వయంగా జైలుకెళ్లి సీఎం అయిన రేవంత్ కు విషయం బాగా తెలుసు. సానుభూతితో కేటీఆర్ తన ప్రభుత్వానికి ఎసరు పెడుతాడని తెలుసు. అందుకే కేసీఆర్, కేటీఆర్ ల విషయంలో రేవంత్ రెడ్డి ధైర్యంగా ముందడుగు వేయడం లేదు.ఇక గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వ్యూహకర్త ఐడియాలజీతో సోషల్ మీడియా ద్వారా యుద్ధం చేసి గెలిచాడు రేవంత్ రెడ్డి. కేసీఆర్ ను గద్దెదింపడంలో ఇదే సోషల్ మీడియా కాంగ్రెస్ కు పాశుపతాస్త్రమైంది. ఎంతలా అంటే.. ఇన్ని సంక్షేమ పథకాలు పంచే బదులు ఓ 30 యూట్యూబ్ చానెల్స్ ను, సోషల్ మీడియాలను పెట్టుకుంటే మేం గెలిచే వాల్లం అని స్వయంగా కేటీఆర్ అన్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.అందుకే ఓడిపోగానే కేసీఆర్ చేసిన మొదటి పని.. చిన్నా చితక జర్నలిస్టులందరినీ చేరదేరి వారితో సోషల్ మీడియా సైన్యాన్ని తయారు చేసి రేవంత్ రెడ్డి మీదకు వదిలారు. వారు తెలంగాణలో చీమ చిటుక్కుమన్నా.. రేవంత్ కు అంటగట్టి నానా యాగీ చేస్తున్నారు.ఎంత కంట్రోల్ చేద్దామన్నా ఇది రేవంత్ చేయి దాటిపోయింది. అప్పట్లో మహబూబ్ నగర్ లో రైతులపై అఘాయిత్యం కానీ.. హైడ్రా కూల్చివేతలు.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో బుల్డోజర్ తవ్వకాలు ఇలా మొత్తం రేవంత్ ఇమేజ్ ను జాతీయ స్థాయిలో డ్యామేజ్ చేయించడంలో కేటీఆర్ సక్సెస్ అయ్యారు.

### శక్తి క్షేత్రం బోయకొండలో అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని బీసీ సంఘం నాయకుల వినతి



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 18:**
శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర బీసీ ఐక్యవేదిక సంఘ నాయకులు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరంకు వినతిపత్రం అందించారు. ఇటీవల కాలంలో తమ సమీప బంధువు గంగమ్మ ఆలయం కు వచ్చేందుకు కొండను ఎక్కుతుండగా ఒక్కసారిగా కుప్పకూలి పడ్డాడని ఆ సమయంలో ఎలాంటి వాహనాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డామని వారు అన్నారు. అధిక ఖర్చుతో కూడిన వాహనంను తీసుకుని వెళ్లి అతని ప్రాణాలను రక్షించుకున్నామని ఈ సందర్భంగా వారున్నారు. బోయకొండకు అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారని భక్తుల సౌకర్యార్థం అంబులెన్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం ఆలయానికి తమ వంతు సాయం చేస్తా మని వారు ఉప కమిషనర్ ఏకాంబరంకు వినతి పత్రం అందిస్తూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఐక్యవేదిక సంఘ అధ్యక్షుడు జన్నే రాజేంద్రనాయుడు యువజన అధ్యక్షుడు ఆవుల విశ్వనాథ నాయిబ్రాహ్మణ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

### తంగేళ్లపాలెం పంచాయతీలో

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

### మాజీఎమ్మెల్యేలు ఎస్ సి వి నాయుడు, ముని రామయ్య



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్ జూలై 18:**
శ్రీకాళహస్తి తొట్టంబేడు మండలం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం తంగేళ్లపాలెం పంచాయతీ పరిధిలో తంగళ్ళపాలెం,ఎస్సీ,ఎస్టీ కాలనీలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో మాజీ ఎమ్మె ల్యేలు ఎస్వీ వి నాయుడు, ముని రామయ్య కార్యక్రమం చేపట్టారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేలు ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమై రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా, ప్రజలను అడిగి తెలుసు కొన్నారు. ఇంకా మీకేమైనా సమస్యలు ఉన్నాయని, మాదృష్టికి తెలియపరిస్తే అధిష్టానందృష్టికి తీసుకెళ్లి, సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు మునిరామయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తల్లికివందనం, వృధా పెన్షన్, గ్యాస్ సబ్సిడీ రుణాలు ప్రజలకు అందడంతో ప్రతిఇంట ఆనందంతో సంతోషంగా ఉంటున్నారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, టిడిపి యువ నాయకులు ఎస్‌సివి దిలీప్, ఎస్సీవి కిరణ్, సీనియర్ నాయకులు సర్పంచ్ శాఖమూరి చెంచు కృష్ణ నాయుడు, ప్రకాష్ నాయుడు, మోహన్ నాయుడు, గోగినేని భాస్కర్ నాయుడు, అంజూరు సుధాకర్, నారాయణ యాదవ్, గాలి బాలాజీ నాయుడు,హరి నాయుడు, అంజూరు రఘురాం, ఇర్లకిషోర్ ఢిల్లీ ప్రతాప్, సుదర్శన్ నాయుడు, చందు, కయ్యూరి శివ, తదితర నాయకులు, ఎస్వీవి అభిమానులు పాల్గొన్నారు.

# పలమనేరు అర్బన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన

## చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు,

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 18:**
పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించినిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ యాలని ఆదేశించారు. ముఖ్యంగా రోడ్డుప్రమాదాల నియంత్రణకు తీసుకున్నచర్యలను సమీక్షించారు. బ్లాక్ స్పాట్స్ సందర్శించి రోడ్డుప్రమాదాలు జరుగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేరనియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలని, అదే విధంగా రాత్రి, పగల బీట్ల పని తీరును నిరంతర మానిటరింగ్ చేయాలని, అప్పుడు నేరాలుతగ్గుతాయని తెలిపారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుగా గుర్తొచ్చేది పోలీసులు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు సహాయం చేయాలి.హత్యలు, హత్యాయత్నాలు, తదితర తీవ్ర బాడిలీ అఫెన్సెస్ జరుగక ముందే మొగ్గదశలోనే. తుంచేయాలి. మహిళాపోలీసులు ఇంటింటికివెళ్లి మహిళలపై జరుగుతున్న నేరాలు,మ్యాట్రిమోని యల్ ఇష్యూస్ వివరించాలి. అంతేకా కుండా సైబర్ నేరాలు, ముఖ్యంగా లోన్ యాప్‌ల మోసాలు, గుడ్ టచ్ బ్యాడ్టచ్, ఫోక్సో నేరాలపైఅవగాహన



చేయాలి. ట్రాఫిక్ క్రమబద్ధీ కరణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘన పైచర్యలు తీసుకోవాలి. డ్రంకన్ అండ్ డ్రైవ్, రోడ్డు భద్రతానియమాలపై కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని ఎస్పీ తెలి పారు. అనంతరం పలమ నేరులో పునర్నిర్మిస్తున్న పోలీస్ క్వార్టర్స్‌ను సందర్శించి నిర్మాణ పనుల ను పరిశీలించారు. ఈ కార్య క్రమంలో పలమనేరు డి.ఎస్పి డేగల ప్రభాకర్, పలమనేరు అర్బన్ ఇన్స్పె క్టర్ నరసింహ రాజు, పలమనేరు అర్బన్ ఎస్.ఐ.లోకేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# నా జీవితం సేవకే అంకితం

### విరుపాక్షపురంలో విద్యాసామగ్రీ పంపిణీ

### ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ కోటేశ్వరబాబు

**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై18:**
శ్రీకాళహస్తి సహాయం చేయాలంటే మనస్సుండాలి. సమాజం పట్ల ప్రేమ ఉండాలి, పనిలో అంకిత భావం ఉండాలి. యుక్త వయస్సులో తనకున్నదాంట్లో కొంత సమాజ సేవకు ఉపయోగిస్తూ దానవీరశూరకర్ణుడిగా పేరొందిన ప్రముఖ సంఘ సేవకులు, ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత, ఏపీడబ్ల్యుజే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు పెద్దమనస్సున్న వ్యక్తి. నిత్యం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలు అందుకుంటూ ముందుకెళ్తున్న ఆయన తన జీవితం సేవకే అంకితమని స్పష్టం చేశారు. తొట్టంబేడు మండలం విరుపాక్షపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న 51 మంది విద్యార్థినీ విద్యార్థులకు పలకలు, పుస్తకాలు వంటి విద్యాసామగ్రి అందించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ఆఖరిరోజు విరుపాక్షపురం గ్రామంలో జరిగిన పంపిణీతో 575 మందికి విద్యాసామగ్రి అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటేశ్వరబాబు మాట్లాడుతూ కష్టాలను దగ్గరగా చూశా.. సొంతంగా అనుభవించా, నా వంతూ సమాజానికి ఏదోకటి చేయాలని సంకల్పించి మెల్ల మెల్లగా పనిచేయటం



ప్రారంభించా. ఇప్పుడు అలుపెరగని బాటసారిలా సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుకెళ్తున్నానని ఆయన చెప్పారు. ఉన్నత విద్యలను అభ్యసించి తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని అకాంక్షించారు. ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాల సాధనతో మంచి పేరు తీసుకురావాలన్నారు. మన నుంచి ఏదైనా దూరం చేయొచ్చు కానీ విద్యను మాత్రం చేయలేరని తెలిపారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో కోటేశ్వర బాబును ఘనంగా సత్కరించారు. ఆయన చేస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.పద్మావతి, ఉపాధ్యాయులు పి.శేఖర్, సి.భాస్కర్, ఏ.రాజ్ కిరణ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్

# భారత ఓపెనర్‌కు షాకిచ్చిన ఐసీసీ..

# ఇంగ్లండ్ జట్టు మొత్తానికి జరిమానా!

క్రికెట్ స్ఫూర్తిని దెబ్బతీసే చర్యలను తీవ్రంగా పరిగణించే అంతర్జాతీయ క్రికెట్ మండలి హద్దు మీరిన ఆటగాళ్లకు జరిమానాలు విధిస్తుంటుంది. ఈ క్రమంలోనే భారత ఓపెనర్ ప్రతికా రావల్‌కు ఐసీసీ షాకిచ్చింది. ఇంగ్లండ్‌తో జరిగిన తొలి వన్డేలో కోడ్‌ను ఉల్లంఘించినందుకు ఓపెనర్‌కు మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానా వేసింది. అంతటితోనే సరిపెట్టకుండా ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించింది. నాట్ సీవర్ బ్రంట్ నేతృత్వంలోని ఆతిథ్య జట్టుకు కూడా భారీ ఫైన్ పడింది. స్లో ఓవర్ రేటు కారణంగా జట్టు సభ్యులకు మ్యాచ్ ఫీజులో 5 శాతం జరిమానా విధించింది ఐసీసీ.
జూలై 17న బర్మింగ్‌హమ్‌లో జరిగిన వన్డేలో ప్రతికా మైదానంలో రెండుసార్లు ఐసీసీ కోడ్‌ను ఉల్లంఘించింది. 18వ ఓవర్లో సింగిల్ తీసే క్రమంలో ఇంగ్లండ్ బౌలర్ లారెన్ ఫిలెర్‌ను ఢీకొట్టింది. 36 పరుగుల వద్ద ఔటైనా ప్రతీకా కోపాన్ని నియంత్రించుకోలేక సోఫీ ఎకిల్‌స్టోన్‌తో వాగ్వాదానికి దిగింది. దాంతో, రెండు పర్యాయాలు ఐసీసీ నియమావళి ఉల్లంఘనకు పాల్పడిన విషయాన్ని మ్యాచ్ అనంతరం రిఫరీ ఐసీసీ క్రమశిక్షణ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. విచారణ సమయంలో భారత ఓపెనర్ తన పొరపాటును





అంగీకరించింది. దాంతో, లెవల్ 1 తప్పిదంగా పరిగణించి ఆమెకు మ్యాచ్ ఫీజులో పది శాతం కోత.. ఒక డీమెరిట్ పాయింట్ విధించారు.

**దీప్తి, జెమీమా మెరుపులతో..**
ఇంగ్లండ్ పర్యటనలో తొలిసారి టీ20 సిరీస్ కైవసం చేసుకున్న భారత మహిళల జట్టు వన్డే సిరీస్‌పైనా గురిపెట్టింది. తొలి వన్డేలో 259 పరుగుల ఛేదనలో దీప్తి శర్మ (62 నాటౌట్), జెమీమా రోడ్రిగ్స్(48)ల మెరుపులతో అద్భుత విజయంతో సిరీస్‌లో ముందంజ వేసింది హర్మన్‌ప్రీత్ కౌర్ సేన. జూన్ 19న లార్డ్స్ మైదానంలో జరుగబోయే రెండో మ్యాచ్‌లోనూ ఆతిథ్య జట్టును చిత్తు చేసి సిరీస్ పట్టేయాలనే కసితో ఉంది

## లార్డ్స్‌లో వీరోచిత పోరాటం..

## 'మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్'గా జడ్డూ!



లార్డ్స్‌లో గెలవాల్సిన మ్యాచ్‌ను భారత జట్టు చేజార్చుకుంది. ప్రధాన బ్యాటర్లు విఫలమైన దశలో సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా అసమాన పోరాటంతో టీమ్‌ను గెలిపించేందుకు సర్వశక్తులు ఒడ్డాడు. టెయిలెండర్లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పిన అతడు ఇంగ్లండ్ వెన్నులో వణుకుపుట్టించాడు. చరిత్రలో నిలిచిపోయే ఇన్నింగ్స్ ఆడిన జడ్డూ శ్రమకు తగిన గుర్తింపు దక్కింది. ఈ వెటరన్ ప్లేయర్‌ను ఆకాశానికెత్తేసిన ప్రధాన కోచ్ గౌతం గంభీర్ 'మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్' ట్యాగ్ ఇస్తున్నామని చెప్పాడు. 'లార్డ్స్ టెస్టులో ఐదోరోజు భారత టెయిలెండర్లు గొప్ప ప్రదర్శన చేశారు. ముఖ్యంగా జడేజా అద్భుత పోరాటం కనబరిచాడు. అందకే అతడు టీమిండియాకు మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్' అని గౌతీ అన్నాడు. సహాయక కోచ్ రియాన్ టెన్ డస్కేట్ సైతం ఇదే అభిప్రాయం వెలిబుచ్చాడు. 'లార్డ్స్ మైదానంలో జడేజా బ్యాటింగ్ వేరే లెవల్‌లో సాగింది. గత రెండు మ్యాచుల్లో అతడు నిలకడగా రాణించాడు. జడ్డూ డ్రెస్సింగ్ రూమ్‌కు ప్రశాంతత తీసుకొచ్చాడు. నేను కొన్ని ఏళ్లుగా అతడిని గమనిస్తున్నా. జడేజా ఆటలో ఎంతో పరిణతి సాధించాడు. నిఖార్సైన బ్యాటర్‌గా అవతరించాడు' అని డస్కేట్ వెల్లడించాడు.

# అతడికి రెస్ట్ ఏమి అవసరం లేదు.. రెండు టెస్టుల్లోనూ ఆడించండి

అండర్సన్-సచిన్ టెండూల్కర్ ట్రోఫీలో భాగంగా భారత్-ఇంగ్లండ్ మధ్య నాలుగో టెస్టు జూలై 23 నుంచి మాంచెస్టర్ వేదికగా ప్రారంభం కానుంది. ప్రస్తుతం ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ జట్టు 2-1 ఆధిక్యంలో ఉంది. లార్డ్స్ టెస్టులో గెలవాల్సిన మ్యాచ్‌లో మెన్ ఇన్ బ్లూ ఓడిపోవడంతో సిరీస్‌లో వెనకబడింది. ఈ క్రమంలో మాంచెస్టర్‌లో ఎలాగైనా గెలిచి మూడో టెస్టు ఓటమికి బదులు తీర్చుకోవాలని భారత జట్టు భావిస్తోంది. ఈ క్రమంలో టీమిండియా మాజీ కెప్టెన్ అనిల్ కుంబ్లే కీలక వ్యాఖ్యలు చేశాడు. ఈ సిరీస్‌లో మిగిలిన రెండు మ్యాచ్‌లలోనూ భారత పేసర్ గుర్రం జస్ప్రీత్ బుమ్రాను ఆడించాలని టీమ్‌మెనెజ్‌మెంట్‌ను కుంబ్లే సూచించాడు. కాగా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా ఇంగ్లండ్ పర్యటనలో కేవలం మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడతాడని జట్టు సెలక్షన్ సమయంలోనే బీసీసీఐ సెలక్షన్ కమిటీ స్పష్టం చేశాడు. ఇందులో భాగంగానే తొలి టెస్టులో ఆడిన బుమ్రా.. రెండు మ్యాచ్‌కు విశ్రాంతి తీసుకున్నాడు. ఈ స్పీడ్ స్టార్ తిరిగి లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్టులో ఆడాడు. ఇప్పుడు కీలకమైన నాలుగో టెస్టులో కూడా బుమ్రా ఆడాలని పలువురు మాజీలు డిమాండ్ చేస్తున్నారు. "ఇండియన్ టీమ్ మెనెజ్‌మెంట్‌లో నేను భాగమై ఉంటే బుమ్రాను కచ్చితంగా మాంచెస్టర్ టెస్టులో ఆడిస్తాను. ఎందుకంటే భారత జట్టుకు ఆ మ్యాచ్ చాలా కీలకం. ఒకవేళ ఈ మ్యాచ్‌లో భారత్ ఓడిపోతే సిరీస్ కథ ముగిసినట్లే. బుమ్రా నాలుగో టెస్టులోనూ కాదు ఆఖరి మ్యాచ్‌లో కూడా ఆడాలి. ముందే మూడు మ్యాచ్‌లు ఆడుతానని బుమ్రా చెప్పొండచ్చు. కానీ ఈ సిరీస్ తర్వాత అతడికి చాలా విశ్రాంతి లభిస్తోంది. కాబట్టి మిగిలిన రెం?డు మ్యాచ్‌లలో కూడా బుమ్రా కచ్చితంగా ఆడాలి.



అతడికి మరింత విశ్రాంతి ఇవ్వాలనుకుంటే, స్వదేశంలో జరిగే సిరీస్‌లకు పక్కనపెట్టండి" అని ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కుంబ్లే పేర్కొన్నాడు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143